## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న భూపతిరెడ్డి

**వెల్దండ, జనవరి26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో వెల్దండ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా గుర్తించి అవార్డు అందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న యెన్నం భూపతిరెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరి, కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌కుమార్, అలీ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**గోపాలపేట,జనవరి 26,ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన బక్కయ్య అనారోగ్యంతో శుక్రవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రేవల్లి మండల అధ్యక్షుడు వాదల పర్వతాలు ఎమ్మెల్యే మేఘా రెడ్డికి దృష్టికి తీసుకెళ్లగా దహన సంస్కారాల కోసం మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్య శీలా రెడ్డి వాదల పర్వతాలు ద్వారా నూతన కుటుంబానికి 5000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజయ్య సుధాకర్ సైదులు బాలస్వామి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపిడిఓ

**ఉప్పునుంతల,జనవరి26 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో ఉప్పునుంతల ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు, జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఎస్సై గురుస్వామి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బెస్ట్ అవార్డు అందుకున్నారు. అదే ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ సరితానంతరెడ్డి, కార్యదర్శి రాజారత్నం, ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడంతో జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో అవార్డు అందుకున్నారు. దీంతో మండల నాయకులు, అధికారులు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## కృష్ణారెడ్డికి ఉత్తమ అవార్డు

**రాజాపూర్,జనవరి 26 ప్రభాతవార్త:** రాజాపూర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డికి శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రవినాయక్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డికి ఉత్తమ సేవా పురస్కార అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి నాయక్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ అవార్డు వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులకు బహుమతుల పంపిణీ

**పెద్దమందడి,జనవరి 26,ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడిన ముందరితండా గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని సర్పంచ్ జయంతి శంకర్ నాయక్ తెలిపారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని సర్పంచ్ జాతీయ జెండాను ఎగరవేసి గ్రామ పంచాయతీ ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ పంచాయతీ సభ్యులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...5 సంవత్సరాల పాటు తనకు సర్పంచ్‌గా అవకాశం ఇచ్చిన తండావాసులందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 31వ తేదీన సర్పంచుల పదవీకాలం ముగుస్తుందని, తన పై ఎంతో నమ్మకం ఉంచి సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామ పంచాయతీలో గతంలో ఎంపీపీ గా ఉన్న మేఘారెడ్డి సహకారంతో ఎంతో అభివృద్ధి చేశానని, ప్రస్తుతం వనపర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన మేఘారెడ్డి సహకారంతో మునుముందు గ్రామ పంచాయతీని జిల్లాలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి తన వంతుగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం అంగన్వాడి చిన్నారులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పారిశుద్ధ్య సిబ్బందికి శానిటేషన్ కిట్‌లను పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి మహేష్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సభావత్ శ్రీనివాసులు, మూడావత్ శంకర్, తదితరులు ఉన్నారు.

## అకాల మరణం పొందిన కానిస్టేబుల్‌కి మేము ఉన్నాము అనీ ఆదుకున్న తోటి కానిస్టేబుల్స్

**వనపర్తి టౌన్,జనవరి 26,ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు అకాల మరణం పొందిన మన తోటి కానిస్టేబుల్ వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న బాలరాజు, పిసి 3195 కుటుంబానికి మనందరం ఉన్నామన్న భరోసా కల్పించాలనే ఉద్దేశంతో తోటి కానిస్టేబుళ్లు మానవతా దృక్పథవాదులు అధికారులు అందరూ అతని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిచడం కోసం తన వంతు సహాయం కల్పించినారు ఇట్టి సహాయం ఆ కుటుంబానికి ఎంతో భరోసాని ఇస్తుందని కోరుకుంటున్నాము అందరి సహృదయంతో ఆ కుటుంబానికి ఎస్పీ 20000 రూపాయలు అంత్యక్రియల రోజు అందించినది, పెద్దమందడి పోలీస్ ఎస్ఐ, మరియు వనపర్తి జిల్లా తోటి ఎస్ఐలు, సిఐలు మరియు డిఎస్పీ మరియు పెద్దమందడి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఒక 1,50,000/ రూపాయలు జమ చేసినారు. ఇట్టి రూపాయలలో 50 వేల రూపాయలు దశదిన కార్యక్రమంల రోజున తన కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది, ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా కానిస్టేబులు నిజామాబాద్ జిల్లా 2013 ట్రైనింగ్ బ్యాచ్ కానిస్టేబులు అందరి సహకారంతో మొత్తంగా 10 లక్షల 78 వేల రూపాయలు జమ అయినవి. ఇట్టి రూపాయలలో తన కుటుంబ సభ్యులకు 70,000/ వేల రూపాయలు ముట్టినవి, మిగిలిన 10 లక్షల 8 వేల రూపాయలలో 7 లక్షల రూపాయలు ఫిక్స్డ్ డిపాజిట్ అతని ఇద్దరు (3.50 లక్షలు) పిల్లల పేరు మీవ సమానంగా, మిలిగిన 3,08,000/ రూపాయలను తన భార్యపిల్లలు1,50,000/ తల్లిదండ్రులకు 1,58,000/ 26.01.2024 తన స్వగ్రామం శ్రీనివాస పురంకి మిత్ర బృందం వెళ్లి అందజేయడం జరిగింది ఆ కుటుంబానికి మేము అందరం ఉన్నాం అన్న భరోసాని కల్పించడం జరిగింది. భవిష్యత్తులో మరే సహాయం అయినా చేయడానికి సిద్ధం అని తెలిపినారు.

## ఉత్తమ ఫోటో గ్రాఫర్ అవార్డుకు ఎంపికైన వినోద్

**వనపర్తి ప్రతినిధి,జనవరి 26,ప్రభాతవార్త:** 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలను అందించినందుకు గాను ఎంపిక చేసిన అవార్డులో భాగంగా జిల్లా సమాచార శాఖ ఫోటో గ్రాఫర్ వినోద్ సాగర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్. జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి కె వనపర్తి స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ల చేతుల మీదుగా ప్రశంస ప్రత్రాన్ని అందుకున్నారు.

## స్వాతంత్ర సమరయోధుడుకి ఘనంగా సన్మానం

**వనపర్తి టౌన్,జనవరి 26,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో 75వ రిపబ్లిక్ డే సందర్భంగా స్వాతంత్ర సమరయోధుగు కడుకుంట్ల వినయచారి తనయుడు పృథ్వీనాదం చారికి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి శాల్వాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చా రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ వార్డు కౌన్సిలర్ సత్యం సాగర్ కౌన్సిలర్ వెంకటేష్ జయసుధలక్ష్మిరవి, కో ఆప్షన్‌సభ్యురాలుఎస్‌కే కైరున్‌షఫీ, చంద్రమౌళి, చుక్కరాజు మురళి దేవన్ననాయుడు, తిరుపతయ్య, రాహుల్ పాల్గొన్నారు.

## రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**వెల్దండ, జనవరి 26, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో రిక్రియేషన్ క్లబ్ సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షులుగా యెన్నం కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా వై.శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా ఉప్పుఆంజనేయులు, సహాయకార్యదర్శిగా వై.వెంకటరమణా రెడ్డి, క్రీడా కార్యదర్శిగా జీ.అమరనాథ్‌యాదవ్, సాంస్కృతిక కార్యదర్శిగా కే.శేఖర్‌రెడ్డి, ఆర్థికకార్యదర్శిగా పూరి.శివకుమార్, కార్యవర్గ సభ్యులు వి.వీరా రెడ్డి, ఆర్.రాధకిషన్‌గౌడ్, వి.వెంకటయ్య, పి.వజ్రలింగం, జయరాములు, అడిట్ కమిటీ సభ్యులుగా బచ్చురామకృష్ణ, పి.వెంకట్‌రెడ్డి, ఎస్.జై పాల్‌రెడ్డిలను ఎన్నుకొని వారిచేప్రమాణ స్వీకారంచేయించారు. గణతంత్రం దినోత్సవం సందర్భంగా క్లబ్ ఆవరణలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేసేలా అధికారులు కృషి చేయాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ -సమీకృత కలెక్టరేట్‌లో అత్యంత ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జనవరి26 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమానికి తమ శాఖల వారీగా అధికారులు తోడ్పాటునందించాలని నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం జిల్లా సమీకృత అధికారుల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ కుమార్ దీపక్ ఉదయం 8.15 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్‌లు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం అదనపు కలెక్టర సమీకృత కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధికారులకు, కార్యాలయ సిబ్బందికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావాణి సమావేశ మందిరంలో అధి కారులు సిబ్బందికి ఏర్పాటు చేసిన తేనీటి విందు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజ లకుప్రతి సంక్షేమ పథకాలుఅందించేలా అధికా రులు అందుబాటులో ఉంటూ, జిల్లా అభివృద్ధికి తమ శాఖల వారీగా తోడ్పాటు అందించాలని కోరారు. రెవెన్యూ అదనపుకలెక్టర్ కె.సీతారామారావు, సమీకృత జిల్లా కార్యాలయఅన్నిశాఖలజిల్లాఅధికారులు, పాత్రికేయులు, వివిధ శాఖల కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# రాజ్యాంగం వల్లే అందరికి స్వేచ్ఛ, సమానత్వం

**◆జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 26 ప్రభాతవార్త:** డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం అందుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి చెప్పారు. జడ్చర్ల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ఎన్‌సిసి విద్యార్థులు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించి వారిని అభినందించారు. అనంతరం ఎన్‌సిసి జాతీయ, రాష్ట్రస్థాయి విభాగాల్లో ఉత్తమ ప్రతిభను సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్చర్ల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే నేటి సమాజంలో అందరు కలిసికట్టుగా స్వేచ్ఛ, సమానత్వంతో జీవిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని వివిధ ఇండ్రస్ట్రీస్‌ని ఆహ్వానించి సిఎస్ఆర్ కార్యకలాపాల ద్వారా ఒక ఇండస్ట్రీకి ఒక పాఠశాలను అప్పగించి జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయులో బోధిస్తున్న విద్యాభ్యాసాన్ని సక్రమంగా అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

# శాంతికుమార్‌కు ఎంపి టికెట్ కేటాయించాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 26 ప్రభాతవార్త:** మెజార్టీ ప్రజలైన బిసిలను రాజకీయంగా అణిచివేస్తూ అన్ని ముఖ్యమైన పదవులలో అగ్రవర్ణ కుల నాయకులకు పెద్దపీట వేస్తున్న అన్ని రాజకీయ పార్టీలు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు బిసిలకే కేటాయించాలని బిసి సేన నాయకులు డిమాండ్ చేశారు. జడ్చర్ల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో అడిగితే వచ్చేది శూన్యం పోరాడితేనే రాజ్యాధికారం గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం బిసి సేన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సింలు మాట్లాడుతూ బిసిలను ఓట్లు వేసే యంత్రాలుగా అన్ని రాజకీయ పార్టీలు చూస్తూ పాలనలో భాగస్వామ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలు పెట్టని అన్నారు. పార్టీ ఉన్నతికోసం పని చేసిన బండారి శాంతికుమార్‌ను కాదని 2014,2019 పార్లమెంట్ ఎన్నికల ముందు పార్టీలోకి వలస వచ్చిన అగ్రవర్ణ కుల నాయకులకు పార్లమెంట్ సీటు కేటాయించి బిజెపి పార్టీ బండారు శాంతికుమార్‌కు అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఈ నెల 28న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వస్తున్న కేంద్ర మంత్రి అమిత్‌షా వచ్చే ఎన్నికలలో శాంతికుమార్‌కే పార్లమెంట్ సీటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో 65 శాతంకు పైగా బిసి జనాభా ఉందని, పార్లమెంట్ సీటు బిసిలకు కేటాయించిన పార్టీకే మా మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, జిల్లా నాయకులు గోపాల్, నియోజకవర్గ కార్యదర్శి రామస్వామి, మండల కార్యదర్శి సరభి రఘు, కట్ట మురళి, కావలి గోపాల్, సురభి, ఆంజనేయులు, కుచ్చరకల్ వెంకటయ్య పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న బిసిసేన సభ్యులు

# కేంద్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**అమరచింత,జనవరి 26,ప్రభాతవార్త:** రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు, జిఎస్ గోపి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రైలులకు నష్టం జరిగే నాలుగు చట్టాలను రద్దు చేయాలని ఏడాది పాటు ఢిల్లీలో రైతుల తరపున పోరాటం చేసిన నాయకుల పై అక్రమ కేసులు పెట్టి జై లకు పంపినారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు నష్టం జరిగే చట్టాలను అమలు చేసి కార్పోరేట్ శక్తులకు పూర్తిగా తార దత్తం చేయ డానికి కేంద్రం పొనుకున్నదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. దేశంలో పెట్రోల్ డీజిల్ పెరగడంతో నిత్యవసర సరుకులు పేదలకు అందకుండా కేంద్ర ప్రభుత్వం చేసిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతు ఉద్యమంలో మరణించిన రైతు కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని రైతుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాంగ్ చేశారు. లేనిచో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి వెంకటేష్, అజయ్, ఆర్ఎన్ రమేష్, కే.రాజన్న, ప్రసాద్, సామెల్, శ్యాంసుందర్, తోకల కృష్ణయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

## విద్యార్థులకు పేట్ల అందజేత

**బాలానగర్,జనవరి26 ప్రభాతవార్త:** 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని బాలానగర్ మండలం గంగాధరపల్లి గ్రామానికి చెందిన చిల్లా రవిందర్ ముదిరాజ్ తన ఉదారత్వాన్ని చాటుకుంటున్నారు. శుక్రవారం ఈ మేరకు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని పేద విద్యార్థినీ, విద్యార్థులకు భోజనం తీనే ప్లేట్లను బహూ కరించారు చిల్లా రవిందర్ ముదిరాజ్. ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది తాను ఈ సేవా కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. గతేడాదిలో విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాలకు సంబంధించి షూస్, టై, బెల్టులు తది తర వస్తువులను అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామంలోని విద్యా ర్థులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నతంగా రాణిస్తే అదే చాలని రవిందర్ అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా విని భవిష్యత్తులో మరింత ఎదగలని ఆకాంక్షించారు. ఈ సంద్భంగా విద్యా ర్థినీ, విద్యార్థులతో పాటు గ్రామస్తులందరికి ఆయన స్వాతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఉపాధ్యా యురాలు వకులాదేవి, సర్పంచ్, విద్యార్థులు రవిందర్‌ను శాలువాతో సన్మా నించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిల్లా కొమురమ్మ వెంకటేష్, పాఠశాల ఛైర్మన్ బి.లింగం, గ్రామ అధ్యక్షులు తిరుపతయ్య, సామ్యానాయక్, ఎండి మైబు, బి.శ్రీను, ఆర్. రమేష్, జి. శ్రీశైలం, పి.బాలరాజు, బి. శ్రీను పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న దృశ్యం

## యువకులకు వాలీబాల్ కోర్ట్ ఏర్పాటు

**కొత్తకోట,జనవరి 26,ప్రభాతవార్త:** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీ యువకుల కోసం గ్రామ సర్పంచ్ రావుల సుదర్శన్ రెడ్డి సహకారంతో 8వ వార్డు సభ్యులు ధనుష్ ఆధ్వర్యంలో బొజ్జన్న సాయంతో పెంటల అడుగు స్థలాన్ని జేసిబితో చదును చేసి వాలీబాల్ కోర్టును ఏర్పాటు చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర టీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో గ్రామ పంచా యతీలకు అందజేసిన వాలీబాల్ కిట్‌ను యువకులకు అప్పగించారు. అట్టి స్థలంలో ఏరానపటు చేసిన వాలీబాల్ కోర్టును సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులను క్రీడలో ప్రోత్సహించాలని కోరారు. క్రీడలు కూడా వ్యాయామంలాంటిదే అని అలాగే మానసిక పున రుత్తే జానికి కూడా దోహదపడుతుందనిఅన్నారు. యువకులు మంచిచదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకునావంతు సహకారం ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం వాలీబాల్ కోర్టుకు ప్రత్యేక సహకారం అందించిన బొజ్జన్న, ధనుష్‌లను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సాయిలు, మాజీ వార్డుమెంబర్ పెద్ద కుర్మయ్య, మెస్త్రి నాగన్న, డీకే లక్ష్మయ్య పాల్గొన్నారు.



## దాడులకు పాల్పడే సంస్కృతి మాది కాదు

**■కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**

**పాన్‌గల్,జనవరి 26,ప్రభాతవార్త:** గత రెండు రోజుల కిందట ఎంపీపీ పై దాడి చేసిన సంఘటనపై కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఎంపీపీ పెంచిపోసించిన కార్యకర్తలే దళితబంధు రాలేదని అక్కస్సుతో దాడికి పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రవికుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాముయాదవ్ లు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ పథకాలు దళిత బంధు ఇపిస్తానని మాయమాటలు చెప్పి నీ వెంట తిప్పుకున్న కార్యకర్తలే నీ పై దాడికి దిగారని ఆరోపించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనే తమ పార్టీకి వారు మద్దతు తెలిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ పార్టీకి వారు మద్దతు తెలిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2018 సాధారణ ఎన్నికల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు పై దాడి చేయించిన సంఘటన గుర్తుకు లేదా అని ప్రశ్నించారు. కోర్టు కేసులకు నిందితులకు డబ్బులు ఇచ్చిన సంగతి మర్చిపోయారా అని ఈ సందర్భంగా చేశారు. భూదందాలు దౌర్జన్యలు దాడులు చేసే సంస్కృతి బీఆర్ఎస్ పార్టీ నేతలదని కాంగ్రెస్ పార్టీకి నీతి నిజాయితీ పాలన అందించే సంస్కృతి అన్నారు. జరిగిన సంఘటన కాంగ్రెస్ పార్టీకి గాని మంత్రి జూపల్లి ఎలాంటి సంబంధం లేదని తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. రాజకీయంగా ఎదుర్కొలేక తప్పుడు ఆరోపణలతో వ్యక్తిగతంగా దూషించడం తగదన్నారు ప్రజలు బుద్ది చెప్పిన అహంకారం వీడకపోవడం దుర్మార్గపు చర్య అన్నాను ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలె మానుకోవాలని నేను పక్షంలో స్థానిక ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ముంత భాస్కర్ యాదవ్ గ్రంథాలయ డైరెక్టర్ బాలరాజు యాదవ్ కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌సాగర్ బ్రహ్మయ్య బాలస్వామి నరేందర్ గౌడ్, దర్గమ్మ మోటూరి తిరుపతయ్య కదిరేపాడు రామకృష్ణ రామస్వామి విష్ణు పుల్లారావు లోకా రెడ్డి లోకియా నాయక్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## సిల్వర్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులుగా చింతల వెంకటరమణారెడ్డి

**కల్వకుర్తి, జనవరి26, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండావిష్కరణ గావించారు. ప్రతి యేటా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లబ్ నూతన కమిటీ ఎన్నికను చేపట్టారు. సిల్వర్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులుగా చింతల వెంకటరమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాజీ పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బృంగి విజయేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన క్లబ్ సభ్యులకు పలువురు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ తహీసిల్దార్లకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేత

**ఇటిక్యాల జనవరి26 ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన జిల్లాలోని వివిధ మండలాల తాహసిల్దారులకు 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఫరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ చేతులమీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందజేశారు. గద్వాల తాహసిల్దారు వెంకటేశ్వర్లు, ఇటిక్యాల తాహసిల్దార్ నరేందర్, మల్దకల్, గట్టు, అలంపూర్, వడ్డేపల్లి మండలాల తాహసిల్దార్లకు కూడా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వారికి ఉత్తమ ప్రశంసా పత్రాలు అందజేశారు. అదే విధంగాఇటిక్యాలతహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అజిత్ కుమార్, ఎర్రవల్లి మండల తాహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐసుదర్శన్‌రెడ్డి కూడా కలెక్టర్ చేతుల మీదుగాఉత్తమ ప్రశంసాపత్రాలుఅందుకున్న తాహసి ల్దార్లు వెంకటేశ్వర్లు

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**బాలానగర్,జనవరి26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవనం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో చట్టబద్ధత పాలన కోసం ఆయన పటిష్టమైన రాజ్యాంగాన్ని రచించిన మహోజ్ఞాని అని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం, స్థానిక గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు అనిరుధ్‌రెడ్డి, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు అనిరుధ్‌రెడ్డికి భాజా భజంత్రీలతో బ్యాండ్ మేళంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనిరుధ్‌రెడ్డితో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు శంకర్‌నాయక్, స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి, వెంకట్‌నాయక్, వెంకట్‌రెడ్డి, తిరుపతి, నందమూని దత్తాత్రేయ, రాజేశ్వర్‌రెడ్డి, డిప్యూటి సర్పంచ్ గిరిధర్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, డిప్యూటి సర్పంచ్ గిరిధర్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి గుడిసెల యాదయ్య, నర్సింహులు, వెంకట్రాం నాయక్, బుజ్యానాయక్, రాఘవేందర్‌గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

**లింగాల,జనవరి26 ప్రభాతవార్త:** లింగాల మండల పరిధిలోని జీలుగుపల్లి తండా గ్రామంలోని ప్రాథమిక విద్యార్థులకు గ్రామానికి చెందిన బిక్యానాయక్, తన మనవడు మనీష్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. తన మనవడు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు తమవంతు సహాయంగా ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ అంగన్‌వాడి టీచర్ కౌసల్య, బిజెపి మండల నాయకులు కిషన్‌నాయక్, యువకులు భాస్కర్, మల్లేష్, గ్రామస్తులు ఉన్నారు.

## శివమాల మండల దీక్షాధారణ స్వీకరించిన శివస్వాములు

**అడ్డాకుల,జనవరి 26 ప్రభాతవార్త:** మండలంలోని కన్మనూరు గ్రామంలో శ్రీ పార్వతీ సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు శివశ్రీ సురేష్ శాస్త్రి వారిచే శ్రీశైల శ్రీ మల్లికార్జునస్వామి శివమాల మండల దీక్షాధారణ స్వీకరించిన శివస్వాములు ఈ దీక్షకాలం 41 రోజులు స్వామివారి నామస్మరణ, అర్చన, అభిషేకములు నిర్వహిస్తూ కాలక్షేపం చేస్తూ ఆ స్వామివారి చెంతకు చేరే ప్రయత్నంలో భాగమే ఈ దీక్ష కాలం పూర్తయ్యే సరికి వారి తెలిసి తెలిక అనుభవిస్తున్న పాప క్మల నుంచి విముక్తి చెంది తన పాదముల చెంతకు నన్ను చేర్చుకుంటే చాలా స్వామి అనే నమ్మకంతో భక్తులు చేసే నియమమే ఈ శివదీక్ష వారితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా మందు మాంసము తీసుకోకుండా నియమాన్ని పాటించడం జరుగుతుందని అర్చకులు సురేష్ శాస్త్రి తెలిపారు. దీక్ష స్వీకరించిన స్వాములు శ్రీనివాసులు, ప్రవీణ్, మన్యంకొండ, కృష్ణ, చింటు, మధుసాగర్, జగపతి, పరమేశు స్వాములు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎస్సై

**అడ్డాకుల,జనవరి26 ప్రభాతవార్త:** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం అడ్డాకుల మండల సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ మాధవరెడ్డికి జిల్లా స్థాయిలో ఎస్పీ, కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా అడ్డాకుల ఎస్సై మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన విధుల పట్ల విశ్వసనీయతతో పనిచేసే అలవాటు చేసుకోవాలని సామాన్య ప్రజలకు మన సేవలను అందిస్తేఅదే పాలకులు మనపై గౌరవం పెంపొందిస్తారని కొనియాడారు. నేడు నాకిచ్చిన ఈ ప్రశంసా పత్రం నా వృత్తి పట్ల ఎంతో గౌరవాన్ని పెంపొందించిందని మరింత బాధ్యతతో నా కర్తవ్యాన్ని నెరవేరుస్తానని ప్రజల పట్ల ప్రజాస్వామ్యం పట్ల ప్రభుత్వానికి నా శక్తిమేర పనిచేసే బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు. నాకు సహకరించిన నా తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా పోలీస్ శాఖకు మంచి గుర్తింపు తీసుకొస్తానని అడ్డాకుల సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ మాధవరెడ్డి అన్నారు.

## మంత్రి రాక ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

**ఇటిక్యాల జనవరి26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ పంచాయితీలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభోత్సవానికి శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ఉమ్మడి జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరుకావడంతో శుక్రవారం సాయంత్రం అల్లంపూర్ సిఐరాజు ఇటిక్యాల ఎస్ఐ అశోక్ కుమార్‌లు గ్రామపంచాయితీ దగ్గర ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అల్లంపూరు యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్పంచు జోగుల రవి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి శ్యామ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ లు ఉన్నారు.

## ఉత్తమ బిఎల్‌వోలుగా రమాదేవి, వెంకటేశ్వరమ్మ

**పెద్దమందడి,జనవరి26,ప్రభాతవార్త:** పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన అంగన్వాడీ టీచర్ ఆత్మకూరు రమాదేవి, వీరాయిపల్లి అంగన్వాడీ టీచర్ వెంకటేశ్వరమ్మలు ఉత్తమ బీఎల్‌వోలుగా ఎంపికయ్యారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి చేతుల మీదుగా వారు అవార్డులు అందుకున్నారు. గత ఎన్నికల్లో బీఎల్‌వోలుగా (బూత్ లెవెల్ ఆఫీసర్) ఓటర్లకు సేవలందించినందుకు గాను ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు వారు తెలిపారు. కలెక్టర్ అవార్డు తమకెంతోబాధ్యతనుపెంచిందని, అంగన్వాడీ టీచర్లుగా బీఎల్‌వోలుగా ప్రజలకు, ఓటర్లకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వారు పేర్కొన్నారు.

## నేడు అల్లంపూర్‌కు జిల్లా ఇంఛార్జ్ మంత్రి దామోదర్ రాజ నర్సింహ రాక

**ఇటిక్యాల జనవరి 26 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శనివారం ఉమ్మడి జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజ నరసింహ జడ్పీ చైర్మన్ సరితా తిరుపతయ్య ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ హాజరుకానున్నట్లు యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి సర్పంచు రవి మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్‌లు తెలిపారు. అలంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనం అనంతరం చౌరస్తాలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రి పరిశీలన అలాగే ఎర్రవల్లి మండల కేంద్రంలో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవన ప్రారంభోత్సవం చేయనున్నట్లు అలాగే ఉదండాపురం శాసనూల్, బీచుపల్లి గ్రామపంచాయితీలలో నిర్మించిన పల్లె దావఖానాలను ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాక కలుగొట్ల లోని కస్తూర్భ గాంధీ బాలికల విద్యాలయం బొంకూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలోని మన ఊరు మన బడి పనులను ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. అల్లంపూర్‌కు మంత్రి వస్తుండడంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

